లెక్క తేలింది..!

- పూర్తయిన నామినేషన్ల ఉపసంహరణ
- పాలేరులో ముగ్గురు, ఖమ్మంలో నలుగురి ఉపసంహరణ
- రెండుచోట్ల కలిపి పోటీలో 69 మంది అభ్యర్థులు

ఖమ్మం మయూరిసెంటర్/ఖమ్మంరూరల్: ఖమ్మం పాలేరు నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దిగుతున్న అభ్యర్థుల లెక్క తేలింది. ఖమ్మంలో స్క్రూటినీ అనంతరం 36మంది అభ్యర్థులు ఉండగా బుధవారం నలుగురు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 32మంది మిగిలారు. ఇకపాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు మొత్తం 42 మంది నామినేషన్లు దాఖలు చేయగా.. అందులో స్క్రూటినీలో ఇద్దరిని తిరస్కరించారు. ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 37మంది బరిలో నిలిచినట్లయింది.

ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థులు..

అభ్యర్థి పేరు	పార్టీ
1.పువ్వాడ అజయ్‌కుమార్	బీఆర్‌ఎస్
2.తుమ్మల నాగేశ్వరరావు	కాంగ్రెస్
3.యర్రా శ్రీకాంత్	సీపీఎం
4.అయితగాని శ్రీనివాసరావు	బీఎస్పీ
5.కుక్కల నాగమణి	అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ
6. పాల్వంచ రామారావు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
7.బత్తుల నాగేశ్	బహుజన రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ
8.మిరియాల రామకృష్ణ	జనసేన
9. రామల స్వరూప	ఇండియన్ బిలీవర్స్ పార్టీ
10.రొడ్డ శివయ్య	దళిత బహుజన పార్టీ
11.లిక్కి కృష్ణారావు	బహుజన లెఫ్ట్ పార్టీ
12.మండడపు వికాస్	యుగ తులసి పార్టీ
13.కాటేపల్లి శైలజ	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
14.షబ్నం	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ)
15.యెచ్చు సునీల్	విద్యార్థుల రాజకీయ పార్టీ

స్వతంత్ర అభ్యర్థులుగా అన్నబతుల అజయ్‌కుమార్, ఆంథోని సురేష్, ఇనపనూరి దుర్గ, కుక్కల అజయ్ హార్దిక్, గుడికందుల సత్యనారాయణ, గుర్రం సత్యనారాయణ, గుంటి నాగరాజు, షేక్ జమీల్, నకిరికంటి సురేష్‌కుమార్, నజీమాబేగం, బానోతు ప్రసాద్, మారకపూడి శ్రీనివాసులు, ముత్యం అర్జునరాజు, రయీస్ అన్వర్, రామావరపుల రవికుమార్, బాణాల లక్ష్మణాచారి, సీమ రాంబాబు.

పాలేరు నియోజకవర్గ అభ్యర్థులు..

అభ్యర్థి పేరు	పార్టీ
1.పొంగులేటి శ్రీనివాసరెడ్డి	కాంగ్రెస్
2. కందాళ ఉపేందర్‌రెడ్డి	బీఆర్‌ఎస్
3.తమ్మినేని వీరభద్రం	సీపీఎం
4. నున్నా రవికుమార్	బీజేపీ
5. అల్లిక వెంకటేశ్వరరావు	బీఎస్పీ
6.కుక్కల నాగయ్	అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ
7.తేజావత్ బాలకృష్ణ	భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ
8. దూలం వెంకటనారాయణ	ప్రజావాణి పార్టీ
9. పాపిట్ల రాంమూర్తి	సకల జనుల పార్టీ
10. కొమ్మూ ప్రసాద్	దళిత బహుజన పార్టీ
11. మట్టి ప్రసాద్	బహుజన ముక్తి పార్టీ
12. కాంపాటి వెంకటేశ్వర్లు	మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా
13. హలావత్ రామారావు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా

ఇండిపెండెంట్లుగా నెల్లూరి అచ్యుతరావు, అజ్మీరా కృష్ణ, అమరగాని మల్సూర్‌గౌడ్, ఎదరుగట్ల చిట్టి మల్లు, కోయిని అమరేందర్, గడ్డం వీరబాబు, గోపోజు రమేశ్, తెలగమళ్ల రాంబాబు, పసుమర్తి శ్రీనివాస్, పంబా సూర్యనారాయణ, బారి అశోక్, భూక్యా పార్వతి, బైరవబొట్ల శ్రీనివాసరావు, కేసాని మారుతిబాబు, ఇస్లావత్ రవీందర్, ఇస్లావత్ రాజేందర్, రామసహాయం మాధవిరెడ్డి, రాంరెడ్డి సుంకిరెడ్డి, వాంకుడోత్ తిరుపతినాయక్, హలావత్ శోభన్‌బాబు, అన్నాబత్తుల శ్రీనివాస్, షేక్ సిరాజుద్దీన్, గుగులోత్ సురేశ్, మందా సంజీవరావులు బరిలో ఉన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకే పని చేశా..



ఖమ్మంమయూరిసెంటర్: 40వ డివిజన్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి



రఘునాథపాలెం: మంచుకొండలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఎన్నికల ప్రచారంలో మంత్రి, ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: ప్రజల ఆకాంక్షల మేరకే తనకు ఉన్న పదవులను ఉపయోగించి ఖమ్మం అభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం పని చేశానని ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని పలు డివిజన్లలో ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి నిర్వహించిన రోడ్ షోలో, ఆత్మీయ సమ్మేళనాలతో పాటు రఘునాథపాలెం మండలంలోని కోటపాడు ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ నాలుగేళ్లల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఖమ్మం ముఖ చిత్రం మార్చామని అన్నారు. కేసీఆర్ అభివృద్ధి చేయమని మంత్రి పదవి ఇస్తే, నీ ఇంటి కోసం, నీ కుటుంబం కోసం బినామీల పేరుతో ఆస్తులు సంపాదించుకున్నామని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలను విమర్శించారు. టెక్నాలజీ సాయంతో తన వాయిస్‌తో దూషించినట్లు రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ చిల్లర రాజకీయాలకు తెరలేపడం విచారకరం అన్నారు. తాను చదువుకున్న వాడిని, విజ్ఞత కలిగిన వాడినని ప్రజా ప్రతినిధులను, ప్రజలను, పెద్దలను ఎవరిని అగౌరవంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతు బంధుకు రాం..రాం.., దళిత బంధుకు జై భీం, ధరణిని కూడా గంగలోకి పంపిస్తారని ఎద్దేవా చేశారు. తుమ్మల స్వార్థం వల్ల ఎంతో మంది రాజకీయ జీవితం సమాధి అయిందన్నారు. రోడ్ షోలో పాల్గొన్న పువ్వాడకు ఆయా డివిజన్లలో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎన్నికల సమన్వయ కమిటీ సమన్వయకర్త ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, వంటికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్, ఎడేల్లి భీక్షం, గుత్తా రవి, మందడపు నరసింహారావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, అజ్మీరా వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా నాయకులు మందడపు నరసింహారావు, సుధాకర్, మాధవరావు, ఆత్మ కమిటీ చైర్మన్ భూక్యా లక్ష్మణ్‌నాయక్‌తో పాటు భూక్యా రాము నాయక్, రమేశ్, లాలు, సైదులు, అర్వపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జోరుగా ప్రచారాలు..

పోరాటాలు చేసే శక్తి కమ్యూనిస్టులకే ఉంది: తమ్మినేని

కూసుమంచి: ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే శక్తి ఒక్క కమ్యూనిస్టులకే ఉందని సీపీఎం పాలేరు అసెంబ్లీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు ఇన్‌చార్జ్ బండి రమేశ్, మండల ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ, మాజీ జెడ్పీటీసీ ఎర్రబోయిన భారతి, మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, నాయకులు గురుమూర్తి, సన్మంతరావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పోరాడే పార్టీకి అండగా నిలవాలి..

కామేపల్లి: ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి అండగా నిలిచి పార్టీ అభ్యర్థి మోకాళ్ల కృష్ణను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముచ్చర్లలోని ఓ ఫంక్షన్ హాల్లో ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ప్రకాశ్, రమేశ్, మోహన్‌రావు, జానకి, మురళి, తూము పిచ్చయ్య, కోలా అప్పారావు, సిరిపురపు సూర్యం, ఆంగోత్ లాలు, భూక్యా శ్రీహరి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలి..

ఖమ్మంమయూరిసెంటర్: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, పాలకపక్షాలను ప్రశ్నిస్తున్న గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఎం ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు. బుధవారం నగరంలోని టూటౌన్ ప్రాంతంలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు మచ్చ సూర్యం, లక్ష్మి, నర్రా రమేశ్, చింతల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలపరచాలి..

ఖమ్మం రాపర్తినగర్: స్వచ్ఛమైన రాజకీయాల కోసం బీఎస్పీని బలపరచాలని బీఎస్పీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి అయితగాని శ్రీనివాస్‌గౌడ్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెల్లవారు జామునే విధుల్లోని మున్సిపల్ కార్మికులు, వివిధ పార్కుల్లో వాకర్లను కలిసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి..

కామేపల్లి: బీజేపీతోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఇల్లెందు బీజేపీ అభ్యర్థి ధరావత్ రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం పండితాపురం, గోవింద్రాల, నెమలిపురి గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనేపథ్యంలో నెమలిపురిలో 50 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు జర్పుల రామారావు, నాయకులు భూక్యా శ్రీను, పోలూరి చంద్రయ్య, జాలె శ్రీను, బాలగాని గోపికృష్ణ, రాయల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంలో చేరిక

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 52వ డివిజన్‌లో పలు కుటుంబాలు బీఆర్‌ఎస్‌ను వీడి బుధవారం పార్టీ ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుల సమక్షంలో షేక్ చిన్న హుస్సేన్ ఆధ్వర్యాన 40 కుటుంబాలు సీపీఎంలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో కరీమ్, నాగుల్‌మీరా, ఖాసిం, సైదా, షేక్ మౌలాలి, షేక్ షఫీ, మహ్మద్ ఖలీల్, శుబాని, చిన్న మైబు, అస్మా, ఖాజాబీ, రిజవాన, సన్ని తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, జబ్బార్, నవీన్‌రెడ్డి, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్ చింతల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా..?



కూసుమంచి: గైగోళ్లపల్లిలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంరూరల్: కొండాపురంలో ప్రసాద్‌రెడ్డి ప్రచారం

ఎన్నికల ప్రచారాల్లో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి/ఖమ్మంరూరల్: మళ్లీ గెలిస్తే అభివృద్ధి చేస్తామంటూ బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాల్లో చెబుతున్నారని, గత పదేళ్ల అధికారంలో ఉండి చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా? అంటూ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో–చైర్మన్, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. బుధవారం కూసుమంచి, ఖమ్మంరూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామం వెళ్లిన సమస్యలే కనబడుతున్నాయని, తన స్వలాభం కోసం కందాళ పార్టీ మారారు తప్ప.. అభివృద్ధి కోసం కాదన్నారు. పాలేరులో తనను గెలిపిస్తే అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ఏడాదిలోగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. మరోమారు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాగా, ఆయా గ్రామాల్లో పొంగులేటికి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, రామసహాయం వెంకటరెడ్డి, ఎడవెల్లి ముత్తయ్యతో పాటు కొరివి వెంకటరత్నం, ఎండీ హఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, సుధాకర్‌రెడ్డి, మాదాసు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఖమ్మంరూరల్ మండలంలోని తనగంపాడుకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి తిరుమలకొండ నాగరాజు, గ్రామీణ వైద్యుడు తొట్ల విజయ్‌లు పొంగులేటి సమక్షం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి గెలుపును కోరుతూ..

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు, ఎంపీపీ వజ్జా రమ్య వేర్వేరు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఖమ్మంరూరల్ మండలంలోని రాఘవేంద్ర నగర్, సత్యనారాయణపురం, ఆదిత్యనగర్‌లలో సీపీఐ నాయకుడు దండి సురేశ్‌తో కలిసి శ్రీలక్ష్మి, కొండాపురం, సీతారాంపురంలలో ప్రసాద్‌రెడ్డి, నేలకొండపల్లి మండలం కోనాయిగూడెంలో ఎంపీపీ రమ్య ఇంటింటి ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో గరికపాటి ఆంజనేయప్రసాద్, మిడకంటి చినవెంకటరెడ్డి, కొనకటి రామకృష్ణారెడ్డి, పంగా రాంబాబు, శాఖమూరి రమేశ్, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, యలమంచి శ్రీను, పల్లెర్ల పాండు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్లు..

- వివరాలు సేకరిస్తున్న రిటర్నింగ్ అధికారులు
- పాలేరు డివిజన్‌లో 80 మందికి అవకాశం



నేలకొండపల్లి: అత్యవసర సేవల్లో పని చేస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ల కోసం అవకాశం ఉండగా.. వినియోగించుకోదలచిన వారు నిర్ణీత ఫారం 12ను పూర్తి చేసి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని ఎన్నికల అధికారులు తెలిపారు. అత్యవసర సర్వీస్‌లకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా మీడియా పాస్‌లు కలిగిన జర్నలిస్టులకు ఈ సారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అనుమతించిందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుండని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, దరఖాస్తు ఫారాలను నోడల్, రిటర్నింగ్ అధికారులు నుంచే కాకుండా ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్‌ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేయాల్సి ఉంటుందని తెలిసింది. ఇందు కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ అందుబాటులో ఉంచారు.

ఎవరెవరికి..

వైద్య రంగంలో పని చేస్తున్న వారికి, అగ్నిమాపక శాఖ సిబ్బంది, ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఎన్నికల సంఘం వారితో అనుమతి పొందిన జర్నలిస్టులు, పౌర సరఫరాల సంస్థ, విద్యుత్ సంస్థ, ఎయిర్‌పోర్టు అథారిటీ, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, బీఎస్‌ఎన్‌ఎల్ తదితర సంస్థల్లో పని చేస్తున్న సిబ్బందికి ఎన్నికల సంఘం నిర్ధారించింది. ఇందులో భాగంగా పాలేరు నియోజకవర్గంలో మొత్తం 80 మంది జర్నలిస్టులను గుర్తించారు. వీరి వివరాలు, ఓటర్ల జాబితాలో క్రమ సంఖ్య, చిరునామా, పోలింగ్ కేంద్రం ఇతరత్రా వివరాలను సేకరిస్తున్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, ఎంపీడీఓ కె.జమలారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సెల్ఫీ ఓటుపై అవగాహన కల్పించాక మాట్లాడుతూ.. ఈ నెల 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో అందరూ ఓటు హక్కు వినియోగించుకుని వంద శాతం పోలింగ్ అయ్యేలా అవగాహన పెంచాలని అన్నారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ బండి భాస్కర్, నేలకొండపల్లి పంచాయతీ కార్యదర్శి దేవేందర్, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అధ్యాపకులకు అభినందనలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌ఆర్ బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 10 మంది ఉత్తమ అధ్యాపకులకు ఇటీవల స్పందన ఈడా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గురు స్పందన అవార్డులను లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఈమేరకు అవార్డులు పొందిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

18న జాబ్‌మేళా

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 18వ తేదీన ఎంఎస్‌ఎన్ లాబొరేటరీ హైదరాబాద్ ఆధ్వర్యాన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022, 2023వ విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు జాబ్‌మేళాకు హాజరుకావచ్చన్నారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి గౌరవ వేతనంతో పాటు భోజన వసతి సంస్థ కల్పిస్తుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేలకొండపల్లి: మండలంలోని ముజ్జుగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తున్నందున్న నేడు(గురువారం) వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని ఆచార్లగూడెం, ముజ్జుగూడెం, అనాసాగారం, సదాశివాపురం, నేలకొండపల్లి, గువ్వలగూడెం గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

లంబాడీలకు టికెట్ ఇవ్వకపోవడం అన్యాయం

కామేపల్లి: ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ లంబాడీలకు రాకుండా కొందరు అడ్డుకున్నారని కామేపల్లి జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ పేర్కొన్నారు.బుధవారం కొత్తలింగాలలోని బీఆర్‌ఎస్ ఎన్నికల కార్యాలయంలో మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో కాపాడుకున్న తమకు కాదని, కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన కనకయ్యకు టికెట్ కేటాయించడం అన్యాయం అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసి ఇల్లెందు గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు తీర్థాల చిదంబరరావు, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంతోటి అచ్చయ్య, కేళోత్ భాస్కర్, బోడేపూడి వీరప్రతాప్, సామా మోహన్‌రెడ్డి, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, మాలోత్ శంకర్‌నాయక్, బానోత్ వస్రాం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ

ఎన్నికలప్పుడే కనిపించే వారి మాటలు నమ్మొద్దు..



కూసుమంచి: హట్యాతండాలో కందాళకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



ఖమ్మంరూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

ఎమ్మెల్యే, పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: ఎన్నికలప్పుడే కనిపించి, మాయ మాటలు చెప్పి, ఓట్లు అడిగే వారిని నమ్మొద్దని ఎమ్మెల్యే, పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని జుజుల్‌రావుపేటతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పాలేరులో గెలుపు తనదేనని, లోకల్ బిడ్డనైనా తనకే ప్రజల మద్దతు ఉంటుందని కందాళ అన్నారు. మరోమారు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కందాళ గెలుపుతోనే సాధ్యమవుతుందని అన్నారు. కాగా, ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కందాళకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమాల్లో పాలేరు నియోజకవర్గ సమన్వయ కర్తలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, తాళ్లూరి జీవన్‌కుమార్ మాట్లాడగా.. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, జెడ్పీటీసీ ఇంటూరి బేబీ, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయంతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మంరూరల్ మండలం నాయుడుపేటలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతీ కుటుంబం బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిందని, పొందిన మేలు మర్చిపోకుండా కేసీఆర్‌కు అండగా ఉండి, పాలేరు నుంచి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు బెల్లం వేణు, ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కందాళ కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం..

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు, పిండిప్రోలు, కేశ్వాపురం గ్రామాల్లో కందాళ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ, కుమార్తె దీప్తి ఇంటింటి ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ నాయకులు ధనుంజయ్, క్రిష్ణయ్య, వీరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కామేపల్లి: మండలంలోని గోవింద్రాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులతో పాటు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బుధవారం గోవింద్రాల పాఠశాలలో వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బుగ్గినేని నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, కుమారస్వామి శ్రీధర్, పద్మ, రమాదేవి, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీకి తగ్గట్టుగానే సైబర్ నేరాలు

ఖమ్మంక్రైం: నేటి సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే సైబర్ నేరాలు విజృంభిస్తున్నాయని సైబర్ క్రైమ్ స్టేషన్ సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం నగరంలోని క్రిష్ణవేణి కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఏదైనా స్కీమ్ పేరుతో వ్యక్తిగత వివరాలు అడిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ నరసింహారావు

రుణమాఫీ చెల్లించక పెరిగిన వడ్డీలు

ఖమ్మం మామిళ్లగూడెం: రైతులకు రుణమాఫీ నేటికి చెల్లించకపోవడంతో వడ్డీలు పెరిగాయని రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంజిరాల రాజేశ్ ఆరోపించారు. బుధవారం సంఘ కార్యాలయం కమాన్‌బజార్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనోళ్లు, సన్నబియ్యం ఇస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో రేషన్ షాపుల్లో తొమ్మిదిరకాల వస్తువులు ఇచ్చిన చరిత్ర ఉందని చెప్పారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు విశ్వాల్ కమిటీ నివేదిక ఇస్తే, ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. కామా అశోక్, జోషి పాల్గొన్నారు.